క్లుప్తంగా

ట్రినిటిలో ఓరియంటేషన్ డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కాలేజీలో గురువారం ఇంజనీరింగ్ ఫస్టియర్ విద్యార్థులకు ఓరియంటేషన్ డే కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి జేఎన్‌టీయూ సీఎస్ఈ హెచ్‌వోడీ సతీశ్, ప్రొఫెసర్ సమ్మయ్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని దాని సాధనకు పాటుపడాలన్నారు. మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశన్, సురేశ్, బొప్పరి వంశీ, పద్మిని, స్వాతి, లక్ష్మి, ప్రభాకర్, ఆరిఫ్, వెంకటస్వామి, మహేందర్, రామ్మూర్తి, శ్రీనివాస్, కిషన్, రవీందర్, రాజు, విజయ పాల్గొన్నారు.

మందకృష్ణ సభ విజయవంతం చేయాలి

పాలకుర్తి: దివ్యాంగులు, చేయూత పెన్షన్ల పెంపు కోసం గోదావరిఖనిలో ఈనెల 20న నిర్వహించనున్న మందకృష్ణ మహాసభను దివ్యాంగులు, వితంతువులు, చేయూత పెన్షన్‌దారులు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ పాలకుర్తి మండల ఇన్‌చార్జి కొండల రాజేందర్ మాదిగ పిలుపునిచ్చారు. కుక్కలగూడుర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుక్క మహేశ్, ఉపాధ్యక్షులుగా బెక్కం రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా ఏదుల జాసిన, ప్రచార కార్యదర్శిగా బెక్కం మల్లయ్య, సంయుక్త కార్యదర్శిగా బెక్కం రాజమ్మను ఎన్నుకున్నట్లు రాజేందర్ పేర్కొన్నారు.

ప్రకృతి వైద్య చికిత్సతో ప్రయోజనం



చికిత్స అందిస్తున్న వైద్యబృందం

కోల్‌సిటీ: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రకృతి వైద్య చికిత్సతో చాలా ప్రయోజనం చేకూరుతుందని రామగుండం లయన్స్‌క్లబ్ ప్రతినిధులు తెలిపారు. గోదావరిఖనిలోని స్వతంత్ర చౌక్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రకృతి వైద్య చికిత్స శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు క్యాస శ్రీనివాస్ ప్రారంభించారు. రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సంస్థాన్ సంస్థ ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా ప్రకృతి వైద్యం అందిస్తున్నట్లు వైద్య బృందం డీకే వైష్ణవ్, టీహెచ్ ఆకాశ్‌శర్మ, పీహెచ్ విష్ణు లాండ్యే తెలిపారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వడ్లకొండ ఎల్లప్ప, ట్రెజరర్ రాజేంద్ర కుమార్, ప్రతినిధులు పి.మల్లికార్జున్, కజాంపురం రాజేందర్, బంక రామస్వామి, పి.శరత్‌బాబు, బేణిగోపాల్ త్రివేది, సత్యనారాయణ, రంగమ్మ పాల్గొన్నారు.

ఆర్‌ఎఫ్‌సీఎల్ కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి

గోదావరిఖని: రామగుండంలోనే ఆర్‌ఎఫ్‌సీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు కాసిపేట లింగయ్య కోరారు. ప్రధానమంత్రి, ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ కేంద్ర మంత్రి, ఎంఎస్ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ మంత్రి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రికి గురువారం ఆయన లేఖ రాశారు. నోయిడాలో ఆర్‌ఎఫ్‌సీఎల్ ప్రధాన కార్యాలయం ఉండటంతో ప్లాంట్ నిర్వహణలో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్లాంట్‌కు దగ్గరగా కార్పొరేట్ కార్యాలయం ఉంటే నిరంతర పర్యవేక్షణ, మెరుగైన సమన్వయం, మెరుగైన కార్యాచరణ సామర్థ్యం ఉంటుందన్నారు. ఏ చిన్న రిపేర్ అయినా ఢిల్లీ నుంచి సీఈఓ రావాల్సి వస్తోందన్నారు. దీంతో మరమ్మతు పనుల్లో ఆలస్యంతో పాటు ఈ ప్రభావం యూరియా ఉత్పత్తిపై చూపుతోందన్నారు. దేశ ప్రధాని జోక్యం చేసుకుని రామగుండంలో ఆర్‌ఎఫ్‌సీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు.

ఓదెల మల్లన్న ఆలయ చైర్మన్‌కు సన్మానం

ఓదెల: ఓదెల మల్లన్న దేవస్థానం చైర్మన్‌గా ఎంపికైన ఓదెలకు చెందిన చీకట్ల మొండయ్యను, డైరెక్టర్ తీర్థాల రాజారాంను పద్మశాలీ సంఘం తరఫున గురువారం దేవస్థానంలో సన్మానించారు. మల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్‌గా మొండయ్యను ఎంపిక చేసినందుకుగాను ఎమ్మెల్యే విజయరమణారావుకు పద్మశాలీ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

మళ్లీ తెగిన నక్కల ఒర్రె వంతెన



మల్యాల-పోచంపల్లికి వెళ్లే రహదారిలో తెగిన తాత్కాలిక వంతెన



మల్యాల-పోచంపల్లి నక్కల ఒర్రె దాటుతుండగా ప్రవాహంలో చిక్కుకున్న వ్యవసాయ కూలీలను కాపాడుతున్న రైతులు (ఫైల్)

- రైతులకు తప్పని పాట్లు
- హైలెవల్ వంతెన నిర్మించాలని స్థానిక ప్రజల డిమాండ్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాల-పోచంపల్లి గ్రామాల మధ్య నక్కల ఒర్రెపై వంతెన లేక రైతులు, వ్యవసాయకూలీలు, పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వం మట్టి రోడ్డు వేసింది. ఎన్నికల్లో శాశ్వత రోడ్డు, వంతెన నిర్మిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. ఇటీవల వ్యవసాయ పనులకు పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట నుంచి వచ్చిన వ్యవసాయ కూలీలు ఒర్రె దాటుతుండగా ప్రవాహంలో చిక్కుకున్నారు. అక్కడే ఉన్న రైతులు తాళ్ల సాయంతో వారిని కాపాడారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన పైపులు సరిచేసి మొరం పోసి రాకపోకలు పునరుద్ధరించారు. అయితే మంగళవారం కురిసిన భారీ వర్షానికి మళ్లీ పైపులు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. ఇప్పటికైనా రోడ్డు మంజూరు చేసి హైలెవల్ వంతెన నిర్మించాలని చేపట్టి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

జీఎం కార్యాలయాల ఎదుట ఐఎన్‌టీయూసీ ధర్నా



గోదావరిఖని: ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



రామగిరి: ధర్నాలో ఐఎన్‌టీయూసీ నాయకులు

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సమస్యల కోసం ఐఎన్‌టీయూసీ నాయకులు కదం తొక్కారు. రామగుండం రీజియన్‌లోని మూడు జీఎం కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, లాభాల వాటా 35శాతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మళ్లీ మెడికల్ బోర్డు నిర్వహించి గతనెల 31న నిర్వహించిన మెడికల్ బోర్డులో పాల్గొన్న వారందరినీ అన్‌ఫిట్ చేయాలన్నారు. మారుపేర్ల కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలివ్వాలని కోరారు. నాయకులు ధర్మపురి, సదానందం, వడ్డేపల్లి దాస్, టైసన్ శ్రీను, గుండేటి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, గడ్డం వెంకన్న, తాటి రాజయ్య, రమేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట..

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట ఐఎన్‌టీయూసీ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్జీ–2 జీఎం వెంకటయ్యకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ ఉపాధ్యక్షుడు బదావత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో నాయకులు కొత్త సత్యనారాయణరెడ్డి, శాలిగామ మల్లేశ్, శ్రీనివాస్, రాజయ్య, సమ్మయ్య, రవీందర్, రవీందర్, మార్కండేయ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామగిరి: సింగరేణిలో కార్మికులు సమస్యలు త్వరగా పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఆర్జీ–3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు గురువారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏపీఏ జీఎం కె.నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. వివిధ గనులకు సంబంధించిన ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



సుల్తానాబాద్‌లో వేడుకలు



పాలకుర్తి: చిన్నారితో ఉట్టి కొట్టిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



రామగుండం: ఉట్టి కొడుతున్న విద్యార్థులు

సుల్తానాబాద్: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్, ఐపీఎస్ పాఠశాలల్లో ముందస్తుగా గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, ఐపీఎస్ విద్యాసంస్థల అధినేత మాటేటి సంజీవ్ కుమార్ వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

ఆదర్శ విద్యాలయంలో..

రామగుండం: పట్టణంలోని ఆదర్శ (మోడల్) విద్యాలయంలో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పంబాల సదానందంయాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించారు.

పాలకుర్తి: మండల పరిధిలో ఈసాలతక్కళ్ళపల్లిలోని జేమ్స్ మోడల్ పాఠశాలలో ముందుస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు. ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే చిన్నారులను తన భుజాలపై ఎక్కించుకుని ఉట్టికొట్టించి అందరినీ ఉత్సాహపరిచారు. పాఠశాల కరస్పాండెంట్ మహేశ్, హెచ్‌ఎం స్వప్న, టీచర్లు పాల్గొన్నారు.

బల్దియా వాహనాలకు చెత్త ఇవ్వండి



అవగాహన కల్పిస్తున్న బల్దియా అధికారులు

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం అధికారులు గురువారం 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా స్థానిక గంగానగర్‌లో ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులు, డిస్పోజబుల్ గ్లాసులు వాడొద్దని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ ఉపయోగించినా, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసినా జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, శానిటరీ జవాన్లు సంపత్, అశోక్, సోమేశ్వర్, ఉమా మహేశ్వర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• లక్కారం పాఠశాలలో దొంగతనం

ముత్తారం: మండలంలోని లక్కారం జెడ్పీ పాఠశాలలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తలుపులు పగలగొట్టి మూడు బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం పాఠశాలకు వచ్చేసరికి తలుపులు పగలగొట్టి ఇన్వర్టర్‌కు సంబంధించిన మూడు బ్యాటరీలు కనిపించకపోవడంతో హెచ్‌ఎం సుహాసిని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై నరేశ్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ దొంగతనం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎత్తుకెళ్లిన బ్యాటరీల విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని హెచ్‌ఎం తెలిపారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాలకు చెందిన ఉల్లి శ్రీనివాస్(43)అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనివాస్ కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. రోజూ తాగి వస్తుండగా భార్య కోమల వారించింది. 13న పురుగుల మందు తాగాడు. గమనించిన కటుంబ సభ్యులు కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు పెద్దపల్లికి తరలించగా పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు అభిషేక్, కూతురు అభినయ ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కాల్వశ్రీరాంపూర్ పోలీసులు పేర్కొన్నారు.

• అదుపుతప్పిన కారు

ఓదెల: మండలంలోని బాయమ్మపల్లెలో పెళ్లికి వెళ్తున్న కారు అదుపుతప్పింది. గురువారం హన్మకొండ నుంచి మడకకు పెళ్లికి వస్తున్న కారు బాయమ్మపల్లె మూలమలుపు వద్ద అకస్మాత్తుగా అదుపుతప్పి పంటపొలాల్లోకి వెళ్లింది. అందులో ప్రయాణిస్తున్న దంపతులు ప్రాణాలతో బయటపడ్డారు.

• సింగరేణి స్క్రాప్ పట్టివేత

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కార్పొరేషన్ 23వ డివిజన్ గౌతమినగర్‌లో సింగరేణి స్క్రాప్‌ను డీసీఎం వ్యాన్‌లో తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న సింగరేణి ఆర్జీ–1 సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఎండీ అక్బర్, సామ శ్రీనివాస్ సిబ్బందితో డీసీఎం వ్యాన్‌ను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సింగరేణి స్క్రాప్ తరలిస్తున్న డీసీఎం వ్యాన్‌ను పోలీసులు ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సింగరేణి అధికారుల ఫిర్యాదుతో ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

• సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు

ఓదెల: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా మండలంలోని కనగర్తిలో బీఆర్‌ఎస్ నాయకులు తలపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనాన్ని పోలీసులు గురువారం అడ్డుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు బండ నిఖిల్, బీరం రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

• మరణించి.. ఇద్దరికి చూపునిచ్చి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన దగ్గుల విక్రం(60) గుండెపోటుతో బుధవారం రాత్రి మృతి చెందాడు. గతంలో విక్రం ఎన్టీపీసీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా చేశాడు. బుధవారం ఆయాసంగా ఉందనడంతో స్థానిక జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. విక్రం నేత్రాలను దానం చేయడానికి ఆయన భార్య పద్మ, కూతురు మౌనిక, అల్లుడు సారయ్య, సోదరులు సత్యం, శ్రీను అంగీకారం తెలిపారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. నేత్రదాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేశ్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు అభినందించారు.

• చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బొంపల్లి శివారులో ఈనెల 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సంపత్ (36) కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించాడని రూరల్ ఎస్సై మల్లేశ్ తెలిపారు. మృతుడికి దివ్యాంగురాలైన భార్య శ్రీలత, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

పెద్దపల్లి ఏసీపీ జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో అభిమానులు

కాల్వశ్రీరాంపూర్: పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణయాదవ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు గురువారం కాల్వశ్రీరాంపూర్ మజీద్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాల్వశ్రీరాంపూర్ ఎస్సైగా పని చేసిన సమయంలో స్థానికంగా ఉన్న చెంచు కుటుంబాలకు శాశ్వత గృహాలు కట్టించారన్నారు. వారి పిల్లలకు ప్రత్యేక ట్యూటర్‌ను నియమించి విద్యాభ్యాసం చేయించారని గుర్తు చేశారు. మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఫకీర్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేశ్ ముదిరాజ్, సీనియర్ జర్నలిస్టులు బాలె శివప్రసాద్, మేకల మల్లేశ్‌యాదవ్, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు కుమార్, రాజేశ్, రాంచంద్రం, శ్రీనివాస్, శ్రీశైలం, సురేశ్, రాజబాబు పాల్గొన్నారు.

బోధనోపకరణాల తయారీతో విద్యాభివృద్ధి



మాట్లాడుతున్న ఏఎంవో డాక్టర్ పీఎం షేక్

ఎలిగేడు: ఎఫ్‌ఎల్‌ఎన్ టీఎల్‌ఎం మేళా ద్వారా బోధనోపకరణాల తయారీతో విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడతాయని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పీఎం షేక్ అన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ టీఎల్‌ఎం మేళాను పీఎం షేక్ ప్రారంభించారు. ఈ మేళాలో 25 టీఎల్‌ఎంలు పాల్గొనగా అందులో ఐదింటిని జిల్లా మేళాకు ఎంపిక చేశారు. ఎంఈవో నరేంద్రచారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం దేవేందర్‌రావు, పీఎస్ హెచ్‌ఎం సంతోష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

ఆర్జీ–1 ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే..



సుందిళ్ల ఎల్లయ్య | శ్రీకాంత్‌యాదవ్ | అన్నెపు సుధాకర్ | పంజాల రవి | నామని శ్రీనివాస్



ఎండీ షబ్బీర్ అహ్మద్ | మొదుంపల్లి రామస్వామి | జక్కుల శ్రీనివాస్ | బుదిమ సమ్మయ్య | రౌతు లక్ష్మీనారాయణ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 ఏరియాలో పదిమంది ఉత్తమ కార్మికుల పేర్లను యాజమాన్యం ప్రకటించింది. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఏరియా జీఎం కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో జీఎం లలిత్‌కుమార్ చేతుల మీదుగా సన్మానించనున్నారు. అలాగే ఉత్తమ ఉద్యోగిని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సంస్థ సీఎండీ చేతుల మీదుగా సన్మానించనున్నారు. ఏరియాలోని జీడీకే-1, 3వ గనికి చెందిన సుందిళ్ల ఎల్లయ్య(టెండాల్), పల్లె శ్రీకాంత్‌యాదవ్(సపోర్ట్‌మెన్), జీడీకే-2, 2ఏ గనికి చెందిన అన్నెపు సుధాకర్(లైన్‌మెన్), పంజాల రవి(సపోర్ట్‌మెన్), జీడీకే–5 ఓసీపీకి చెందిన నామని శ్రీనివాస్(ఈపీ ఆపరేటర్), ఎండీ షబ్బీర్‌అహ్మద్ (జనరల్ అసిస్టెంట్), జీడీకే–11గనికి చెందిన మొదుంపల్లి రామస్వామి(ఎలక్ట్రీషియన్), జక్కుల శ్రీనివాస్(ఎల్‌హెచ్‌డీఆపరేటర్), జీడీకే సీఎస్పీకి చెందిన బుదిమ సమ్మయ్య(జనరల్ అసిస్టెంట్), అత్యుత్తమమైన ప్రతిభ కనబరిచిన జీడీకే–5 ఓసీపీకి చెందిన లక్ష్మీనారాయణను కొత్తగూడెంలో జరిగే కార్యక్రమంలో సన్మానిస్తారు.

ఆర్జీ–2 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు..



తోకల మైసయ్య | గాదె సురేశ్ | గాలిపల్లి రవీందర్ | మారెం అజయ్ | సతీశ్‌కుమార్



జంగిలి లక్ష్మయ్య

ఏరియాలో ఉత్తమ ఉద్యోగుల పేర్లను యాజమాన్యం ప్రకటించింది. ఆర్జీ–2 ఏరియా కమ్యూనిటీ హాల్‌లో జరిగే వేడుకల్లో ఆర్జీ–2 జీఎం వెంకటయ్య సన్మానించనున్నారు. ఏరియాలోని ఓసీపీ–3లో పనిచేస్తున్న తోకల మైసయ్య(ఈపీ ఆపరేటర్), గాదె సురేశ్(ఎలక్ట్రీషియన్), గాలిపల్లి రవీందర్(టర్నర్), వకీల్‌పల్లిగనికి చెందిన మారం అజయ్(ఎలక్ట్రీషియన్), కుట్ల సతీశ్‌కుమార్(రాంకార్ ఆపరేటర్), ఏరియా నుంచి ఉత్తమ ఉద్యోగిగా ఓసీపీ –3 ఈపీ ఆపరేటర్ జంగిలి లక్ష్మయ్యను ఎంపిక చేశారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే వేడుకల్లో వీరిని సన్మానించనున్నారు.

ఆర్జీ–3, ఏపీఏ ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే..



కుంసోత్ కృష్ణ | నల్లవెల్లి మల్లేశ్ | అందె భద్రయ్య | సరిపెల్లి తిరుపతి | బబ్బల శ్రీనివాస్



కోడం రమేశ్ | మహేంద్రప్రసాద్ | సంపత్‌కుమార్ | వై.రాధాకృష్ణ

రామగిరి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల నుంచి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు ఆర్జీ–3 పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలో నిర్వహించే సింగరేణి ప్రధాన వేడుకల్లో భాగంగా సీఎండీ బలరాంనాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగుల పురస్కారం ప్రదానం చేస్తారు. ఓసీపీ–2 గనిలో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కుంసోత్ కృష్ణ, ఏపీఏ గని నుంచి మల్టీ జాబ్‌వర్కర్ మల్లేశ్ ఎంపికయ్యారు. సెంటినరీకాలనీలోని జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే ఏరియా స్థాయి వేడుకల్లో ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, కొలిపాక నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలు ప్రదానం చేస్తారు. ఓసీపీ–1లో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న అందె భద్రయ్య, ఫిట్టర్‌గా పనిచేస్తున్న సరిపెల్లి తిరుపతి, ఓసీపీ–2లో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బబ్బల శ్రీనివాస్, ఫోర్ మెన్ కొడం రమేశ్, ఏపీఏ గనిలో ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కటుకు మహేంద్ర ప్రసాద్, ఎలక్ట్రీషియన్ వీర్ల సంపత్‌కుమార్, సిహెచ్‌పీలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న వై.రాధా కృష్ణ ఎంపికయ్యారు.

భూగర్భగనుల్లో ఉత్పత్తి వ్యయం తగ్గించాలి



మాట్లాడుతున్న జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని: భూగర్భ గనుల్లో ఉత్పత్తి వ్యయం తగ్గిస్తేనే సంస్థకు భవిష్యత్ ఉంటుందని ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అన్నారు. జీడీకే–11వ గనిపై గురువారం ఏర్పాటు చేసిన మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటికీ భూగర్భగనులు నష్టాల్లో సాగుతున్నాయని, ఉత్పత్తి వ్యయం తగ్గితే నష్టాల్లో కొంత మేర తగ్గించుకోవచ్చన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గురవాణా తీరుపై సమీక్షించుకుని ముందుకు సాగాలన్నారు. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. గని పనితీరు ఉత్పత్తి వివరాలు, రక్షణ తీరుపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అధికారులు ఆంజనేయులు, చిలక శ్రీనివాస్, పి.రమేశ్, బి.మల్లేశం, రాందాస్, శ్రావణ్‌కుమార్, రాజన్న, రవీందర్ పాల్గొన్నారు.

ఆర్జీ–2 ఏరియాలో..

ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3 సీహెచ్‌పీలో మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొగ్గురవాణా విషయాలను ఉద్యోగులకు వివరించారు. ఎస్‌వోటూ జీఎం ఎస్.సంతోష్‌కుమార్, అధికారులు సుజన్‌మెహ్రా, అరవిందరావు, వెంకటరామచంద్ర, రాంరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.